సాక్షి ఆదిలాబాద్

గురువారం । 19 । సెప్టెంబర్ । 2024



బడి ప్రగతికి బాటలు

ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లోని విద్యార్థుల సమగ్ర సమాచారం ఒకేచోట నమోదుకు కేంద్ర ప్రభుత్వం యూడైస్ ప్లస్ పోర్టల్ తీసుకొచ్చింది. వివరాల నమోదు కొనసాగుతోంది. 8లో▸



డివిజన్ ఊసెత్తని సర్కార్..!

బోథ్ రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఇంకా అమలుకు నోచుకోవడం లేదంటున్నారు స్థానికులు. 9లో▸

గరిష్టం/కనిష్టం
32.0/24.0

వాతావరణం

ఆకాశం పలుచోట్ల మేఘావృతమై ఉంటుంది. అక్కడక్కడ జల్లులు పడే అవకాశం ఉంది. గాలిలో తేమశాతం పెరగనుంది.



నిమజ్జనానికి తరలిన గణనాథులు..



పెన్‌గంగ వద్ద గణనాథుని నిమజ్జనం ఇలా..

నిమజ్జనం.. ప్రశాంతం

కైలాస్‌నగర్: వినాయక నిమజ్జన ప్రక్రియ జిల్లా కేంద్రంలో ప్రశాంతంగా ముగిసింది. 11 రోజుల పా టు పూజలందుకున్న గణనాథుల శోభాయాత్ర మంగళవారం ప్రారంభమైంది. భజన కీర్తనలు, డీ జే చప్పళ్ల నడుమ బయ లుదేరిన గణనాథులు బు ధవారం గంగమ్మ ఒడికి చేరాయి. జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండలాల నుంచి జైనథ్ మండలం డొల్లార సమీపంలోని పెన్‌గంగ వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్నాయి. బ్రిడ్జిపై నుంచి ఒక్కొక్కటిగా క్రేన్ సాయంతో నిమజ్జనం చేశారు. ఈ ప్రక్రియ సా యంత్రం నాలుగు గం టల వరకు కొనసాగింది. సు మారు 300కు పైగా విగ్రహాలు నిమజ్జనమై నట్లు అధికారులు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

చిల్లర దోపిడీ!

మావల మండలం బట్టిసావర్‌గాం గ్రామా నికి చెందిన కొడిపాక జైపాల్ వంట గ్యాస్ కోసం ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్నాడు. సిలిండర్‌ను ఇంటికి తీసుకొచ్చిన డెలివరీ బాయ్ రూ.882 బిల్లు తీసుకోవాల్సి ఉండ గా రూ.50 అదనంగా వసూలు చేశాడు. ఇందేటని ప్రశ్నించగా ఆటో చార్జీతో పాటు హమాలీ ఇవ్వాల్సి ఉంటుందని మీకిష్టం లేకపోతే ఏజెన్సీ వద్దకు వెళ్లి తెచ్చుకోవాలం టూ బదులిచ్చాడు. ఇతనొక్కడే కాదు.. జిల్లా వ్యాప్తంగా వినియోగదారులది దాదాపు ఇదే పరిస్థితి. ఆయా ఏజెన్సీల నిర్వాహకులు చిల్లర పేరిట వినియోగ దారులను నిలువు దోపిడీకి గురి చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపో వడం గమనార్హం.



- గ్యాస్ ఏజెన్సీల అక్రమ వసూళ్లు
- ఒక్కో సిలిండర్‌పై రూ.50 వరకు..
- పట్టించుకోని అధికారులు

కైలాస్‌నగర్: వంట గ్యాస్ ఏజెన్సీలు డోర్ డెలివరీ పేరిట వినియోగదారుల నుంచి అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారు. జిల్లాలో సిలిండర్ ధర రూ. 882. అయితే ఏజెన్సీలకు సంబంధించిన డెలివరీ బాయ్స్ ఒక్కో సిలిండర్‌పై అదనంగా రూ.30 నుం చి 50వరకు వసూలు చేస్తున్నారు. ఇదేంటని ప్రశ్నిం చిన వారిని ఏజెన్సీకి వెళ్లి తెచ్చుకోవాలంటూ దురు సుగా ప్రవర్తిస్తున్నారు. సిలిండర్ ఇచ్చేందుకు నిరాక రిస్తున్నారు. ఐదు కిలో మీటర్ల వరకు ఉచితంగానే సరఫరా చేయాల్సి ఉండగా అదనపు చెల్లింపులు లేకుండా సిలిండర్ ఇంటికి చేరడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చిల్లర పేరిట దోపిడీ...

వినియోగదారులకు సిలిండర్లను సరఫరా చేసినం దుకు గాను ఏజెన్సీలకు ప్రభుత్వం కమీషన్ చెల్లి స్తోంది. ఒక్కో సిలిండర్‌కు రూ.60 నుంచి రూ.70 వరకు అందజేస్తోంది. దీంతో ఏజెన్సీలు తమ పరిధి లోని ఐదు కిలోమీటర్ల వరకు వినియోగదారులకు ఉచితంగా డోర్ డెలివరీ చేయాల్సి ఉంటుంది. క్షేత్ర స్థాయిలో మాత్రం డెలివరీ బాయ్స్ వినియోగదారు ల నుంచి రూ.30నుంచి రూ.50వరకు అదనపు వ సూళ్లకు పాల్పడుతున్నారు. చూసేందుకు ఇది చిల్ల రలా కనిపిస్తున్నా నెలకే రూ.లక్షల్లోనే ఉంటుంది. వినియోగదారుల నుంచి ఫిర్యాదులు అందుతున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోకుం డా 'మామూలు'గా వ్యవహరిస్తుండడం అనుమా నాలకు తావిస్తోంది.

జిల్లాలో వంట గ్యాస్ కనెక్షన్ల వివరాలు

ఏజెన్సీలు	17
దీపం కనెక్షన్లు	40,701
ఉజ్వల కనెక్షన్లు	36,679
జనరల్ కనెక్షన్లు	1,39,085

అదనంగా డబ్బులు వసూలు చేస్తే చర్యలు

డోర్ డెలివరీ చేసే ఏజెన్సీలు వినియోగదారు లకు వంట గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వ నిర్ణీ త ధరకే అందించాలి. అంతకు మించి ఒక్క రూపాయి కూడా అదనంగా తీసుకోవద్దు. అక్రమ వసూళ్లకు పాల్పడితే శాఖాపరంగా వారిపై చర్యలు తీసుకుంటాం. ఇలాంటి వాటికి తావుండకూడనే ఉద్దేశంతోనే ప్రభు త్వం గ్యాస్ సరఫరా సేవలను ఆన్‌లైన్ చేసిం ది. వినియోగదారులు ఆన్‌లైన్‌లోబుక్ చేసిన ప్పుడే బిల్లు చెల్లించినట్లైతే ఇలాంటి సమస్య లు ఉత్పన్నం కావు. -వాజీద్ అలీ, డీఎస్‌వో

న్యూస్‌రీల్

డీఎడ్ పరీక్షలు ప్రారంభం

ఆదిలాబాద్‌టౌన్: జిల్లాలో బుధవారం నుంచి డీఎడ్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభ మయ్యాయి. ఆదిలాబాద్, ఉట్నూర్‌లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. తొలిరోజు 255 మంది అభ్యర్థులకు గాను 243 మంది హాజరై నట్లు పరీక్షల విభాగం సహాయ కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

క్రీడాకారులు వివరాలు అందించండి

ఆదిలాబాద్: రాష్ట్రంలో క్రీడా పాలసీ అమలుకు ప్రభుత్వం సన్నద్ధమవుతున్న తరుణంలో 2019 జనవరి నుంచి ఇప్పటివరకు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన జిల్లాకు చెందిన క్రీడాకారులు తమ వివరాలను అందించాలని జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేశ్వర్లు ప్రకటనలో పేర్కొ న్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియద ర్శిని స్టేడియంలో గల డీఎస్‌ఏ కార్యాలయం లో ఈనెల 23లోగా వివరాలు అందించాలని సూచించారు. వారి క్రీడా వివరాలకు సంబం ధించిన పత్రంపై సంబంధిత స్పోర్ట్స్ అసోసి యేషన్ సెక్రటరీ/కోచ్/పీడీ/పీఈటీలు ధ్రువీక రిస్తూ సంతకం చేయాల్సి ఉంటుందని తెలిపారు. వివరాలకు క్రీడా పాఠశాల శిక్షకుడు రాజును 77803 69672నంబర్‌లో సంప్రదిం చాలని సూచించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఇచ్చోడ విద్యార్థులు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ రోజారాణి

ఇచ్చోడ: మండలకేంద్రంలోని గిరిజన (బాలి కల) గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థు లు వైష్ణవి, అంకిత రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీ లకు ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ రోజారా ణి తెలిపారు. ఇటీవల నిర్వహించిన జిల్లాస్థా యి అథ్లెటిక్స్ అండర్–18 విభాగంలో 100 మీటర్ల పరుగుపందెంలో వైష్ణవి, 1000 మీటర్ల పరుగు పందెంలో అంకిత బంగారు పతకాలు సాధిం చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై నట్లు తెలిపారు. వీరు ఈనెల 19, 20 తేదీల్లో ఓయూ లో నిర్వహించనున్న పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఎంపికైన వి ద్యార్థులను ఆమె అభినందించారు. ఇందులో వైస్‌ప్రిన్సిపాల్ గీతాంజలి, స్వప్న, పీడీలు స్రవంతి, నందిని, పీఈటీ లత తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ.. బలోపేతం



జిల్లా కేంద్రంలోని సుందరయ్యనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు (ఫైల్)

- ఇప్పటికే 'మినీ'లను 'మెయిన్'గా ఉన్నతీకరణ
- తాజాగా హెల్పర్ల పదోన్నతులపై ఫోకస్
- టీచర్, హెల్పర్ల బదిలీల కోసం దరఖాస్తు ప్రక్రియ
- ఆ తర్వాత పూర్తిస్థాయి ఖాళీల నివేదిక

సాక్షి,ఆదిలాబాద్: అంగన్‌వాడీ వ్యవస్థ బలోపేతం పై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇప్పటికే 65 ఏళ్లు దాటిన టీచర్లు, హెల్పర్లకు పదవీ విరమణతో పాటు మినీ అంగన్‌వాడీలను మెయిన్‌గా ఉన్నతీక రించే చర్యలు చేపట్టింది. తాజాగా హెల్పర్ల పదోన్న తులపై ఫోకస్ పెట్టింది. అంతే కాకుండా టీచర్, హెల్పర్ల బదిలీల కోసం దరఖాస్తు ప్రక్రియ కొనసా గుతుంది. ఆ తర్వాత అంగన్‌వాడీల్లో పూర్తిస్థాయి ఖాళీల నివేదిక తయారు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. అంగన్‌వాడీలను ప్రీ స్కూళ్లగా తయారు చేస్తామని ప్రభుత్వం పేర్కొన్న దరిమిలా ఆ దిశగా అడుగులు పడుతున్నాయి.

ఇదీ పరిస్థితి..

జిల్లాలో మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో ఐదు ప్రాజెక్టులు ఆదిలాబాద్‌అర్బన్, బోథ్, జైనథ్, నా ర్నూర్, ఉట్నూర్ ఉన్నాయి. వీటి పరిధిలో 1,256 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. నార్నూర్, ఉట్నూ ర్ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో ఏజెన్సీ పరిధిలోకి వస్తాయి. మిగతా ప్రాజెక్టుల్లోనూ ఏజెన్సీ ప్రాంతా లు ఉన్నాయి. అంగన్‌వాడీ టీచర్‌కు సంబంధించి గతంలో పదో తరగతి ఉత్తీర్ణతపై భర్తీ చేసేవారు. తాజాగా మార్గదర్శకాలు మారాయి. ఇంటర్మీడియె ట్ అర్హతగా తాజా పోస్టులను భర్తీ చేయనున్నారు. హెల్పర్‌కు ఇదివరకు 4వ, 7వ తరగతి అర్హతగా ఉండగా, ఇప్పుడు వారిని కూడా ఇంటర్మీడియెట్ అర్హతగా నిర్ధారించారు. దీంతో అంగన్‌వాడీ విద్య ను పటిష్టం చేయాలనే యోచనలో ప్రభుత్వం ఉం ది. అందుకోసమే టీచర్, హెల్పర్ పోస్టుల ప్రామా ణికం పెంచినట్లు అధికారులు చెబుతున్నారు.

జిల్లాలో ..

అంగన్‌వాడీ కేంద్రాలు	1,256
అంగన్‌వాడీ పోస్టులు	1,256
పనిచేస్తున్న టీచర్లు	1,160
ఖాళీలు	96
హెల్పర్ పోస్టులు	1256
పనిచేస్తున్నవారు	857
ఖాళీలు	399

ఖాళీలపై నివేదిక..

తాజాగా ప్రభుత్వం ఓ నివేదిక తయారీకి చర్యలు చేపట్టింది. అందులో భాగంగా హెల్పర్లకు వారి అర్హతలు, పదోన్నతులు కల్పించేందుకు సిద్ధమవు తుంది. ఈ ప్రక్రియ తర్వాత ఎంత మంది హెల ్పర్లకు పదోన్నతి కల్పించారు.. వాటి తర్వాత ఎన్ని ఖాళీలు ఏర్పడ్డాయి.. ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు టీచర్లు, హెల్పర్లు బదిలీలు కోరుకుంటే అటువంటి దరఖాస్తులు పరిశీలించాలనే ఆదేశాలు వెలువడ్డాయి. ఈ ప్రక్రియ పరంగా ఇరు జిల్లాల కలెక్టర్లు ఒప్పుకోవాలి. ఆయా డీడబ్ల్యూవోలు, సీడీ పీవోలు ఖాళీని బట్టి ముందుకెళ్లాలి. అంగన్‌వాడీ కేంద్రం ఉన్నచోట కాకుండా పలువురు వేరేచోట నివాసం ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో వారు నివాసం ఉండే కేంద్రానికి బదిలీ చేసుకునేం దుకు కూడా అవకాశం ఉంది. అయితే ఆ కేంద్రంలో ఖాళీని బట్టి ఆ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఇలా అంగన్‌వాడీల బదిలీల దరఖాస్తు ప్రక్రియ, పరిశీలన కొనసాగుతుంది.

ఆ తర్వాతే భర్తీ..

ఈ ప్రక్రియ అంతా పూర్తయిన తర్వాత ఖాళీలపై నివేదికను క్షేత్రస్థాయి నుంచి పం పాలి ఉంటుంది. దాని ఆధారంగా ఆయా జిల్లాల్లో టీచర్లు, హెల్పర్ల పోస్టులు ఎన్ని ఖాళీగా ఉన్నాయనే దానిపై స్పష్టత వస్తుం ది. అనంతరం రోస్టర్ పాయింట్ సిద్ధం చేస్తారు. ప్రధానంగా ఐదేళ్ల అనుభవంతో పాటు విద్య అర్హతలు ఉన్న హెల్పర్లను అం గన్‌వాడీ టీచర్లుగా తీసుకోవడం ద్వారా 50 శాతం ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. ఆ తర్వాతే పూర్తిస్థాయి ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ ద్వారా చర్యలు చేపట్టేం దుకు ఆస్కారం ఉంది. కలెక్టర్ ఛైర్మన్‌గా ఉన్న ఈ శాఖా పరంగా ప్రస్తుతం వివిధ అంశాలపై దృష్టి సారిస్తున్నారు. ప్రభుత్వం ఈ నెలాఖరులోగా నివేదిక రూపొందిం చాలని ఆదేశించినట్లు తెలుస్తోంది.

దరఖాస్తు చేసుకున్నారు..



హెల్పర్ల పదోన్న తికి సంబంధించి పలువురు జిల్లాలో దరఖాస్తు చేసుకు న్నారు. ఈ ప్రక్రి య కొనసాగుతుం ది. అందులో వారి అర్హతలను పరిశీలించి చర్యలు తీసుకుంటాం. అంతే కాకుండా బదిలీలకు సంబంధించి కూడా కొన్ని దర ఖాస్తులు వచ్చాయి. సీడీపీవోలు వాటికి సంబంధించి పరిశీలన చేస్తున్నారు.

– సబితా, జిల్లా సంక్షేమ అధికారి

మమ్మల్ని త్రిశంకు స్వర్గంలోకి నెట్టారు..



మేము రిటైర్ అయ్యామా.. లేదా.. అనే త్రిశంకు స్వర్గంలో ఉన్నాం. ప్రభుత్వం 65 ఏళ్లకు రిటైర్మెంట్ ప్రకటించింది. బెనిఫిట్స్ కింద రూ.2లక్ష లు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు రూపాయి ఇవ్వ లేదు. దీంతో మేము విధులు నిర్వహిస్తున్న అంగన్ వాడీ కేంద్రంలోనే గత జూలై నుంచి యథావిధిగా కొనసాగుతున్నాం. హెల్పర్లకు సంబంధించి ఎంత మంది రిటైర్మెంట్‌కు అర్హులనేది తేల్చలేదు.

– రాధ, అంగన్‌వాడీ టీచర్

21లోపు అభ్యంతరాల స్వీకరణ

- జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా
- పంచాయతీ ఎన్నికలపై రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం



కలెక్టర్‌ను సన్మానిస్తున్న ఆయా పార్టీల నాయకులు

కైలాస్‌నగర్: ఈ నెల 13న ప్రకటించిన పంచాయతీ ముసాయిదా ఓటరు జాబితాపై ఏమైనా అభ్యంత రాలుంటే ఈ నెల 21 వరకు సంబంధిత గ్రామ పం చాయతీ కార్యదర్శులకు తెలియజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా అన్నారు. కలె క్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామస్థాయిలో ముసాయిదా జాబితాను పంచా యతీ, మండల అభివృద్ధి అధికారి కార్యాలయాల్లో ఈ నెల 13న ప్రకటించినట్లు తెలిపారు. అందులో ఏమైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉంటే దరఖా స్తులు అందజేయాలని సూచించారు. అభ్యంత రాలను పరిశీలించి ఈ నెల 26లోగా పరిష్కరించ నున్నట్లు తెలిపారు. ఫొటోలతో కూడిన తుది జాబి తాను ఈ నెల 28న ఆయా గ్రామ పంచాయతీ, ఎం పీడీవో కార్యాలయాల్లో ప్రచురించనున్నట్లు వెల్లడిం చారు. కాగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన వినా యక నిమజ్జనం విజయవంతంగా ముగియడంపై రాజకీయ పార్టీల నాయకులు కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఇందులో అద నపు కలెక్టర్ శ్యామలాదేవి, జెడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి, డీపీవో శ్రీలత, డీఎల్‌పీవో ఫణీందర్‌రావు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నలంద ప్రియా, అర్బన్ తహసీల్దార్ శ్రీనివాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సైనికుల సమస్యల పరిష్కారానికి కృషి

- కలెక్టర్ రాజర్షి షా
- రీజినల్ సైనిక్ వెల్ఫేర్ కార్యాలయం ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ రాజర్షి షా

కైలాస్‌నగర్: సైనికులు, మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జిల్లా కేంద్రంలోని సం జయ్‌నగర్ కాలనీలో రూ.8లక్షల వ్యయంతో నిర్మిం చిన రీజినల్ సైనిక్ వెల్ఫేర్ కార్యాలయాన్ని బుధ వారం ప్రారంభించారు. కార్యాలయ ఆవరణలో మొక్క నాటి నీరు పోశారు. అనంతరం తన చాంబ ర్‌లో రీజినల్ సైనిక్ వెల్ఫేర్ బోర్డు సమావేశం నిర్వ హించారు. ఐడీ కార్డు జారీ విధానం, ఇంటి స్థలా లు, వ్యవసాయ భూముల కేటాయింపు, క్యాంటీన్ ఏర్పాటుతో పాటు సైనికులకు వైద్య సౌకర్యాలు కల్పించడంపై చర్చించారు. లీడ్ బ్యాంకు, పరిశ్ర మల శాఖ ద్వారా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాల అ మలుతో పాటు స్వయం ఉపాధికి రుణాలు అందిం చేలా చూడాలని ఆయా శాఖల అధికారులను ఆదే శించారు. ఆర్మీ వితంతువైన సిరికొండ మండల కేం ద్రానికి చెందిన వెల్కర్ పూజకు మంజూరైన రూ. 2లక్షల ఆర్థికసాయం చెక్కు అందజేశారు. ఇందులో ఆర్డీవో వినోద్‌కుమార్, జిల్లా యువజన క్రీడా, సైనిక్ సంక్షేమ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధి కల్పన అధికారి మిల్కా, లీడ్ బ్యాంకు మేనేజర్ ఉత్పల్ కుమార్, సైనిక సంఘం మాజీ అధ్యక్షుడు శంకర్ దాస్, అశోక్, మోహన్, దేవన్న, మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్‌రెడ్డి, రవి, డీబీ చారి, సత్తయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ సభను జయప్రదం చేయండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆదిలాబాద్‌టౌన్: ఓయూలోని ఠాగూర్ ఆడిటోరి యంలో పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 30న నిర్వహించనున్న 50 వసంతాల సభ ను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు సిడాం సాయికుమార్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో కార్యక్రమానికి సంబంధిం చిన పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ, పీడీఎస్‌యూ 50 ఏళ్ల ఉద్యమ ప్రస్థానాన్ని వివరించారు. పేద, బడు గు, బలహీన వర్గాల విద్యార్థులకు అండగా ఉంటూ వారి హక్కుల కోసం చేసిన పోరాడిన తీరును వెల్ల డించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, కులవివక్ష, మ హిళలపై దాడులు, వసతిగృహాల సమస్యలు, పెం డింగ్ స్కాలర్‌షిప్, ఇలా అనేక విద్యారంగ సమస్య లపై రాజీలేని పోరాటాలు చేసినట్లు పేర్కొన్నారు. బహిరంగ సభకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఇందులో నాయకులు అశోక్, అజయ్, తరుణ్, రాధిక, శిరిష, రోషిని, వం దన, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సేవలు.. మరింత చేరువ

- యాప్‌లో అందుబాటులోకి 19 రకాల సేవలు
- ఫోన్ ద్వారానే బిల్లుల చెల్లింపులు
- సమస్యల పరిష్కారానికి టోల్‌ఫ్రీ నంబర్లు 18004250028, 1912


ఆదిలాబాద్‌టౌన్: విద్యుత్ శాఖ ఎన్‌పీడీసీఎల్ యాప్‌తో వినియోగదారులకు మరింత చేరువై సేవ లు అందించేందుకు ముందుకు వస్తుంది. ఇదివ రకు బిల్లుల చెల్లింపుతో పాటు అనేక సమస్యలను నేరుగా కార్యాలయానికి వెళ్లి విన్నవించుకోవాల్సి వచ్చేది. ఈ క్రమంలో వాటిని త్వరితగతిన పరిష్క రించేందుకు ఎన్‌పీడీఎల్ ప్రత్యేకంగా యాప్ రూపొందించింది. దీని ద్వారా 19 రకాల సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులోనే టో ల్‌ఫ్రీ నంబర్‌నూ పొందుపరిచారు. దీంతో వినియో గదారుల సమస్యలు దూరం కానున్నాయి.

19 రకాల సేవలు ఇలా..

రిపోర్ట్ ఆన్ ఇన్సిడెంట్: ఎక్కడైన ఎలాంటి సంఘ టనలైనా జీపీఎస్ లొకేషన్ ద్వారా వినియోగదారు డి ఫోన్ కెమెరా నుంచి ఫొటో తీసి నేరుగా పంపితే సంబంధిత అధికారి అక్కడికి చేరుకొని సమస్యను పరిష్కరిస్తారు.

కన్జూమర్ గ్రీవెన్స్: సమస్యలను నేరుగా యాప్‌లో పొందుపర్చవచ్చు. మీటర్‌నంబర్, సమస్యను వివ రించాల్సి ఉంటుంది. పరిష్కారం కానట్లయితే పున రావృతం చేసుకునే వీలుంది.

సెల్ఫ్‌రీడింగ్: ప్రతినెలా విద్యుత్ బిల్లును స్వయంగా సెల్ఫ్‌మీటర్ ద్వారా రీడింగ్ చేసుకోవచ్చు.



టీజీఎన్‌పీడీసీఎల్ యాప్

పేబిల్స్: విద్యుత్ బిల్లును సర్వీస్ నంబర్ నమోదు చేసి చెల్లించవచ్చు.

బిల్ హిస్టరీ: బిల్లుల చెల్లింపులు తెలుసుకోవచ్చు. నెల బిల్లు ఎంత వస్తుంది. ఏ నెల ఎంత పెరిగిందనే వివరాలు ఉంటాయి.

ఆన్‌లైన్ పేమెంట్ హిస్టరీ: ఆన్‌లైన్ ద్వారా చెల్లించిన బిల్లు వివరాలు ఉంటాయి.

లింక్ ఆధార్‌మొబైల్: ఆధార్‌ను మొబైల్‌కు లింక్ చే సుకోవడం ద్వారా ప్రతినెలా సెల్‌కు బిల్లు వస్తుంది. అనంతరం యాప్ ద్వారా చెల్లించుకోవచ్చు.

జిల్లాలో మొత్తం కనెక్షన్లు	2,79,711
కేటగిరీ	విద్యుత్ కనెక్షన్లు
1	2,13,117
2	26,084
3	1,253
4	24
5	33,068
6	3,904
7	2,259

డొమెస్టిక్ బిల్ క్యాలిక్‌లేటర్: మీటర్ రీడింగ్ వివ రాలు పొందుపర్చితే బిల్లుకు సంబంధించిన సమా చారం చూపిస్తుంది.

కొత్త కనెక్షన్ : కొత్త కనెక్షన్ కోసం వివరాలు పొందు పర్చితే అధికారులు వినియోగదారుడిని సంప్ర దిస్తారు.

పేరు అండ్ లోడ్ మార్పు: పేరు, లోడ్ మార్చుకునే అవకాశాలను కల్పించారు.

పవర్ కంజక్షన్ గైడ్‌లైన్స్: ఏ ఉపకరణాలు వాడితే ఎంత బిల్లు వస్తుందనే వివరాలు సైతం ఇందులో పొందుపర్చారు.

టారీఫ్ డిటేల్స్: చార్జీల వివరాలు కేటగిరీ (గృహ, గృహేతర, పరిశ్రమలు)ల వారీగా ఇందులో ఉన్నాయి.

ఎనర్జీ సేవింగ్ ట్రిప్: విద్యుత్ పొదుపు సూచనలు పొందుపర్చారు.

సేఫ్టీ ట్రిప్స్: విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను పొందుపరిచారు.

ఫీడ్‌బ్యాక్ : సంస్థ అందిస్తున్న సేవలపై అభిప్రాయా లు పంచుకోవచ్చు.

టోల్‌ఫ్రీ నంబర్స్

మొబైల్ ఫోన్‌లో టీజీఎన్‌పీడీసీఎల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఈ సేవలను పొందవ చ్చని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొంటు న్నారు. సమస్యల పరిష్కారం కోసం టోల్‌ఫ్రీ నంబర్ 18004250028, 1912లను ఇందులోనే ఏర్పాటు చేశారు.

నాణ్యమైన సేవలు అందేలా చర్యలు



వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవ లు అందించేందుకు చర్య లు చేపడుతున్నాం. కొత్త యాప్‌ను రూపొందిం చాం. మొబైల్ ద్వారానే బిల్లుల చెల్లింపులు, ఫిర్యాదులు, తదితర సమస్యలను పరిష్క రించేందుకు ఇది దోహద పడుతుంది.

– జీఆర్ చౌహాన్, విద్యుత్‌శాఖ ఎస్ఈ, ఆదిలాబాద్

మై అకౌంట్ : వినియోగదారు పూర్తి వివరాలు ఉం టాయి. మీటర్,ఇతర సమాచారం తెలుసుకోవచ్చు.

బిల్లుల సమాచారం: వినియోగదార దారులకు సం బంధించి బిల్లుల పూర్తి సమాచారం ఉంటుంది.

అధికారులవివరాలు : వినియోగదారుల పరిధి లోని అధికారుల ఫోన్ నంబర్లు అందుబాటులో ఉంటాయి.

కాంటాక్ట్‌అజ్ : తమ పరిధిలోని వివరాలను తెలుసు కోవచ్చు. ఎలాంటి సందేహం ఉన్నా ఫోన్ ద్వారా సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చు.

క్లుప్తంగా

ఐఎన్‌టీయూసీ 327 ఉమ్మడి జిల్లా యూనియన్ ఎన్నిక


కే.సుదర్శన్

మంచిర్యాలరూరల్ (హాజీపూర్): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తెలంగాణ ట్రాన్స్‌కో విద్యుత్ ఉద్యోగుల నూతన కార్యవర్గాన్ని బుధవారం పాత మంచిర్యాలలోని ఓ కన్వెన్షన్ హాల్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐఎన్‌టీయూసీ 327 రాష్ట్ర సెక్రెటరి జనరల్ ఇనుగాల శ్రీధర్, ఎన్‌పీడీసీఎల్ జేఏఓ పెద్ది రమేశ్ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు జేఎల్ఎంలు, ఆర్టిజన్‌లు పెద్ద మొత్తంలో 327 యూనియన్‌లో చేరారు. ఇక ఉమ్మడి జిల్లా ఐఎన్‌టీయూసీ 327 నూతన అధ్యక్షుడిగా కె.సుదర్శన్(లైన్ ఇన్‌స్పెక్టర్), సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జి.వెంకటేశ్వర్(లైన్ ఇన్‌స్పెక్టర్), సభ్యులుగా రామకృష్ణ, మధూకర్, రవీందర్, సురేశ్, శ్రీనివాస్, గంగాధర్, ఉమ్మడి జిల్లా నుంచి పలువురు సభ్యులుగా ఎన్నికయ్యారు.

టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ డెప్యూటీ జనరల్ సెక్రెటరీగా వెంకటరమణ


వెంకటరమణ

బెల్లంపల్లి: తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) కేంద్ర కమిటీ డెప్యూటీ జనరల్ సెక్రెటరీగా బెల్లంపల్లికి చెందిన చంద్రగిరి వెంకటరమణ నియామకం అయ్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ప్రకటించారు. తనను కేంద్ర కమిటీ డెప్యూటీ జనరల్ సెక్రెటరీగా నియమించడంపై వెంకటరమణ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతమే లక్ష్యంగా పని చేస్తానని పేర్కొన్నారు.

కిడ్నాప్ కేసులో నిందితుల రిమాండ్

లక్సెట్టిపేట: కిడ్నాప్‌కు పాల్పడ్డ వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ ప్రకాష్, సీఐ నరేందర్ తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 14న మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో మత్స్య సహకార సంఘ ఎన్నికలు ఉన్నందున గ్రామానికి చెందిన శంకరయ్యకు లింగయ్య, సంతోష్ పోటీ వచ్చారని తెలిపారు. శంకరయ్య ఓటమి భయంతో ఇద్దరిని కిడ్నాప్ చేసినట్లు తెలిపారు. బాదె సరోజ ఫిర్యాదు మేరకు కిడ్నాప్‌కు గురైన వ్యక్తులను కనుగొన్నట్లు తెలిపారు. కిడ్నాప్‌కు సహకరించిన మహ్మద్ మహోద్దీన్, దేవేందర్, రవి, తరుణ్‌లపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తె లిపారు. రెండు కార్లు, రూ.4వేలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఎస్సై సతీష్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ యువ నాయకుడిపై దాడి !

మంచిర్యాలక్రైం: జిల్లా కేంద్రం మంచిర్యాలలో సీసీసీ కార్నర్‌కు చెందిన బీఆర్‌ఎస్ యువ నాయకుడిపై ఓ ప్రముఖ రియల్టర్ అండతో కొందరు వ్యక్తులు మంగళవారం రాత్రి దాడి చేశారు. పోలీసులు గణేశ్ నిమజ్జనం, శోభాయాత్ర బందోబస్తులో ఉండగా.. ఇదే అదునుగా భావించి ఐబీ చౌరస్తాలోని ఓ హోటల్ వెనుకాల దాడి చేసినట్లు బుధవారం వెలుగులోకి వచ్చింది. దాడిని పోలీసులు, బాధితులు రహస్యంగా ఉంచేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఈ విషయమై స్థానిక సీఐ బన్సీలాల్‌ను సంప్రదించగా.. దాడి విషయం తమ దృష్టికి రాలేదని, పద్మశాలినగర్ బోర్డు వద్ద అదే కాలనీలో పక్క పక్క బజారుకు చెందిన వారు గొడవ పడుతున్నారని సమాచారం రాగానే వెళ్లి సర్దిచెప్పి పంపించినట్లు తెలిపారు.

బడి ప్రగతికి బాటలు

- యూడైస్ ప్లస్ ఆధారంగా చర్యలు
- బడుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఇదే ప్రాతిపదిక
- విద్యాసంస్థల సమగ్ర సమాచారం నిక్షిప్తం
- ఉమ్మడి జిల్లాల్లో కొనసాగుతున్న వివరాల నమోదు


జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో అభ్యసిస్తున్న చిన్నారులు(ఫైల్)

ఉమ్మడి జిల్లాలో పాఠశాలల వివరాలు

జిల్లా	ప్రభుత్వ	ప్రైవేటు
నిర్మల్	842	192
ఆదిలాబాద్	1,279	151
మంచిర్యాల	869	221
కుమురంభీం	1,148	102

నిర్మల్‌ఖిల్లా/మంచిర్యాలఅర్బన్: ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లోని విద్యార్థుల సమగ్ర సమాచారం ఒకేచోట నమోదుకు కేంద్ర ప్రభుత్వం యూడైస్ ప్లస్(ఇన్ఫర్మేషన్ ఫర్ ఎడ్యుకేషన్) పోర్టల్ తీసుకొచ్చింది. విద్యాశాఖ అందించే సమగ్ర వివరాల ఆధారంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించనుంది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులు, బోధకుల వివరాలన్నీ నమోదు చేసే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నెల 25వరకు యూడైస్ ప్లస్ 2024–25 విద్యాసంవత్సరం నమోదు ప్రక్రియ ముగియనుంది. ఇంతకు మునుపు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలోని సమాచారం నిక్షిప్తమై ఉండేది. ప్రస్తుతం ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు వివిధ విద్యాసంస్థల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, మౌలిక వసతులు, సదుపాయాల వివరాలన్నీ నమోదు చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఇలా..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నాలుగు వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలు, 40 పైచిలుకు ఇంటర్మీడియట్ కళాశాలలు, ప్రైవేటు బడులు, కళాశాలలకు సంబంధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, వసతుల వివరాలను యూడైస్ ప్లస్ పోర్టల్‌లో నమోదు చేయాలని జిల్లాల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. దీని ప్రకారం ఈ పోర్టల్‌కు ఉపాధ్యాయ, పాఠశాలల వివరాలను అనుసంధానం చేస్తున్నారు. ఒక్కో విద్యార్థి ఆధార్ సంఖ్య, పుట్టిన తేదీ, తరగతి వివరాలు పొందుపర్చుతున్నారు. గత 2021–22 సంవత్సరం వరకు యూడైస్ వివరాలను నమోదు చేయగా, గతేడాది నుంచి మాత్రం యూడైస్ ప్లస్ అనే పోర్టల్‌గా అప్‌గ్రేడ్ చేశారు. ఇందులో నమోదు చేసిన, చేయాల్సిన వివరాలను మూడు విభాగాలుగా విభజించి నిక్షిప్తం చేస్తున్నారు..

తగ్గుతున్న విద్యార్థుల సంఖ్య..

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య క్రమేపీ తగ్గిపోతోంది. గతేడాది 1090 పాఠశాలల్లో 1,26,904 మంది ఉండగా ఈ ఏడాది 1,21,305కు పడిపోయింది. ఈ లెక్కన 5,559 మంది విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, అర్హులైన ఉపాధ్యాయులు, మౌలిక వసతులున్నా విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం విస్మయానికి గురిచేస్తోంది.

ఏమేం ఉన్నాయి..?

ప్రస్తుతం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో యూడైస్ ప్లస్ లో వివరాలు నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో 1 నుంచి ఇంటర్ వరకు దాదాపు 2.5 లక్షల మంది విద్యార్థుల వివరాలను పొందుపరుస్తున్నారు. ఈ గణాంకాల ఆధారంగానే రాబోయే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులు, నిధుల విడుదలకు అవకాశం ఉంది. పాఠశాలల్లో తరగతి గదులు ఎన్ని ఉన్నాయి, విద్యార్థుల సంఖ్య, మరుగుదొడ్లు, ఆటస్థలాలు, వంటగదులు, తాగునీటి వసతి తదితర వివరాలు ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయనున్నారు. ప్రతీ విద్యార్థికి శాశ్వత విద్య క్రమ సంఖ్య(పీఈఎన్, పర్మినెంటు ఎడ్యుకేషన్ నంబరు) కేటాయించనున్నారు. దీంతో ఏయే తరగతుల్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారనే విషయం ఇట్టే తెలిసిపోతుంది. యూడైస్‌లో నమోదు చేసిన వివరాలను అత్యంత గోప్యంగా, ప్రామాణికంగా నిర్వహించడానికి వివిధ స్థాయిల్లో ఉన్న అధికారులు, సిబ్బందికి శిక్షణ పూర్తి చేశారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా తమ పాఠశాలకు సంబంధించిన వివరాలు నమోదు చేస్తున్నారు. కాగా, వివరాల నమోదుపై నిర్మల్ డీఈవో డాక్టర్ ఏ.రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలల సమగ్ర వివరాల ద్వారా పారదర్శకత పెరుగుతుందని, వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించేలా ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

మంచిర్యాల జిల్లాలో..

ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు నమోదులో వెనుకబడినట్లు తెలుస్తోంది. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ప్రీప్రైమరీ నుంచి ఇంటర్ వరకు 1090 ఉన్నాయి. ఇందులో 1,21,305 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇప్పటివరకు 1090 పాఠశాలల్లో 797 పాఠశాలల సమగ్ర వివరాల నమోదు ప్రక్రియ పూర్తి చేశారు. ఇంకా 293 పాఠశాలల నమోదు ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. జిల్లా వ్యాప్తంగా 221 ప్రైవేటు పాఠశాలలు ఉండగా 58,033 మంది చదువుతున్నట్లు ఇదివరకు లెక్కలున్నాయి. యాజమాన్యాలు డేటా పొందుపర్చడంలో మొక్కుబడిగా వ్యవహరిస్తున్నాయి. అపార్టుమెంటులో పాఠశాలలు కొనసాగిస్తుండడం, ఆటస్థలాలు లేకపోవడం వల్ల జాప్యం చేస్తున్నాయి. అర్హతలేని టీచర్లతో బోధన, తక్కువ వేతనాలు చెల్లిస్తుండడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. టీచర్లకు వేతనాలు అందక, తక్కువగా ఉన్నాయని మానేయడం యాజమాన్యాలకు కలిసి వస్తున్నాయి. దీంతో టీచర్ల కాకి లెక్కలతో డేటా నమోదు చేస్తూ తప్పించుకుంటున్నాయి. టీచర్లు ఎప్పుడు మానేస్తారో తెలియదని.. వివరాలు ఎలా నమోదు చేయాలో తెలియకుండా పోతోందని ప్రైవేటు యాజమాన్యాలు వాపోతున్నాయి.

మెరుగైన వైద్యసేవలు అందించాలి

- ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా


మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా

ఉట్నూర్‌రూరల్: గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్య, వైద్యసేవలు అందేలా చూడాలని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా ఆశ్రమ పాఠశాలల ఏఎన్ఎంలు, వార్డెన్లను ఆదేశించారు. ఉట్నూర్‌లోని కుమురంభీం సమావేశ మందిరంలో బుధవారం గిరిజన పోషణ మిత్ర కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించాలని నాలుగు జిల్లాల డీఎంహెచ్‌వోలకు సూచించారు. నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పోషక విలువలు గల భోజనం అందించాలని ఏటీడీవోలకు సూచించారు. యూనిట్ అధికారులు రెండు ఆశ్రమ పాఠశాలలను దత్తత తీసుకోవాలన్నారు. ఇందులో ఉమ్మడి జిల్లా డీఎంహెచ్‌వోలు, ఏడీఎంహెచ్‌వో మనోహర్, డీటీడీవో రమాదేవి, ఏటీడీవోలు, జీసీడీవోలు, వార్డెన్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక


క్రీడాకారులు, కోచ్‌ను అభినందిస్తున్న పీవో ఖుష్బూ గుప్తా

ఉట్నూర్‌రూరల్: జాతీయస్థాయి సబ్‌జూనియర్ ఖోఖో పోటీలకు ఉట్నూర్ ఆదర్శ గిరిజన క్రీడా పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఇందులో సిడాం శంకర్, కుమ్ర సురేందర్, రాథోడ్ శివసాయి, ఆత్రం యాదవ్ రావు, ఆత్రం శివచరణ్, పెందూర్ హన్మంతు ఉన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో ప్రతిభ కనబరిచి వీరు తెలంగాణ జట్టుకు ఎంపికయ్యారు. ఈమేరకు బుధవారం ఉట్నూర్ నుంచి బయలుదేరి వెళ్లారు. ఖమ్మంలో ఈ నెల 19 నుంచి నిర్వహించనున్న శిక్షణ శిబిరానికి హాజరై అటు నుంచి జార్ఖండ్‌లో అక్టోబర్ 29 నుంచి నిర్వహించనున్న జాతీయస్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టు తరఫున పాల్గొంటారు. కోచ్‌గా ఉట్నూర్ క్రీడా పాఠశాల కోచ్ శివకృష్ణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలో ఎంపికైన విద్యార్థులు, కోచ్‌ను పీవో ఖుష్బూ గుప్తా సత్కరించారు. ఇందులో జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి, పీడీ హేమంత్, హాకీ కోచ్ శేఖర్ తదితరులు ఉన్నారు.

సమసమాజ స్థాపనే పీడీఎస్‌యూ లక్ష్యం


పీడీఎస్‌యూ సభ లోగో ఆవిష్కరణ

మంచిర్యాలఅర్బన్: సమ సమాజ స్థాపన లక్ష్యంతో పీడీఎస్‌యూ ఏర్పడిందని వక్తలు అభిప్రాయపడ్డారు. బుధవారం స్థానిక మార్క్స్‌భవన్‌లో మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల పూర్వ, ప్రస్తుత పీడీఎస్‌యూ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది వారోత్సవ సభ లోగో ఆవిష్కరించారు. పీడీఎస్‌యూ ఏర్పడి 50 సంవత్సరాలైన నేపథ్యంలో అక్టోబర్ 24న హైదరాబాద్‌లో జరిగే బహిరంగసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అడ్వకేట్ ఆర్.ప్రకాశం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టి.శ్రీనివాస్, నైనాల గోవర్ధన్, వేణు, మంగ, సమ్మయ్య, రజియా, మల్లేష్, చంద్రయ్య, లాల్‌కుమార్, శ్రీకాంత్, చరణ్, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఉడుముతో ఇన్‌స్టా రీల్స్.. కేసు నమోదు


కడెం: సోషల్ మీడియాలో లైకులు, వ్యూస్ కోసం యువత ఇన్‌స్టా రీల్స్ చేస్తూ చిక్కుల్లో పడుతున్నారు. విభిన్నంగా ఉండాలని ఉడుము పట్టుకుని రీల్స్ చేసిన యువకుడిపై కేసు నమోదైంది. నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండలం అకొండపేట్ గ్రామానికి చెందిన స్నేక్ క్యాచర్ మాడుగుల రాధాకృష్ణ గత నెలలో ఉడుము పట్టుకుని 'భయ్యా ఇప్పుడే నా వేట.. దొరకవట్టిన ఇప్పుడు పొలంలోకి వచ్చింది. కేజీన్నర ఉంటాది భయ్యా కష్టపడి పట్టుకున్నా.. ఇయ్యాల దావతే' అంటూ ఇన్‌స్టాగ్రాంలో రీల్ పోస్ట్ చేశాడు. కరీంనగర్‌కు చెందిన జంతు ప్రేమికుడు ఎదులపురం గౌతం ఈ రీల్‌ను చూసి ఇటీవల నిర్మల్ డీఎఫ్‌వోకు ఫిర్యాదు చేశాడు. డీఎఫ్‌వో ఆదేశాల మే రకు బుధవారం నిందితుడిని పట్టుకుని కేసు నమో దు చేసినట్లు ఎఫ్ఆర్వో గీతారాణి తెలిపారు.

శోభాయాత్రలో విషాదం


సుంక దరహాస్ (ఫైల్)

నిర్మల్‌టౌన్: నిర్మల్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న గణేశ్ నిమజ్జన శోభాయాత్ర వేళ ఓ యువకుడు రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. పట్టణంలోని కురాన్నపేట్ కాలనీకి చెందిన లక్ష్మణ్–కవిత దంపతుల చిన్న కుమారుడు సుంక దరహాస్ (19) హైదరాబాద్‌లోని ఓ కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. మంగళవారం గణేశ్ నిమజ్జనానికి నిర్మల్ వచ్చాడు. రాత్రి 11 గంటల సమయంలో మరో యువకుడితో కలిసి ద్విచక్ర వాహనంపై శివాజీచౌక్ వైపు వెళ్తుండగా బైక్ అదుపుతప్పి కిందపడడంతో తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఫోన్ పోయిందని ఆత్మహత్యాయత్నం..!


గాయాలపాలైన కాశీనాథ్

భైంసాటౌన్: సెల్‌ఫోన్ పోయిందన్న కారణంతో మద్యం మత్తులో ఓ వ్యక్తి బ్రిడ్జి పైనుంచి దూకిన ఘటన బుధవారం భైంసా పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. తానూర్ మండలం బామ్ని తండాకు చెందిన కాశీనాథ్ సెల్‌ఫోన్ మరమ్మతు కోసం భైంసాకు వచ్చి స్థానికంగా మద్యం సేవించి పడిపోయాడు. భార్య బులాబాయి ఫోన్ చేసినా స్పందించకపోవడంతో భైంసాకు చేరుకుని ఆటోస్టాండ్ వద్ద ఆరా తీసింది. దీంతో స్థానిక వైన్స్ వద్ద పడిపోయినట్లు తెలుసుకుని వెంటనే ఆటోలో గ్రామానికి తీసుకెళ్తుండగా ఆర్టీసీ డిపో వద్ద ఆటో ఆపి సెల్‌ఫోన్ పోయిందంటూ బ్రిడ్జిపై నుంచి దూకాడు. దీంతో తీవ్రగాయాలు కావడంతో స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

వృద్ధురాలి ఆత్మహత్య

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం దొనబండ గ్రామానికి చెందిన గుండేవణి బూదమ్మ(60) బలవన్మరణానికి పాల్పడింది. హాజీపూర్ ఎస్సై గోపతి సురేశ్ కథనం ప్రకారం.. దొనబండ గ్రామానికి చెందిన బూదమ్మ రెండేళ్లుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతోంది. దీంతో జీవితంపై విరక్తి చెంది బుధవారం మధ్యాహ్నం ఇంటి ఆవరణలో ఉన్న బావిలో దూకింది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు ఉన్నార. భర్త కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మేకకు మేతకోసం వెళ్లి వృద్ధుడు మృతి

కడెం: తాను పెంచుకుంటున్న మేకకు మేతకోసం వెళ్లిన వృద్ధుడు ప్రాణాలు వదిలిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని సారంగపూర్ గ్రామానికి చెందిన ఎగుర్ల భీరయ్య (78) బుధవారం ఉద యం మేకకు మేత కోసమని ఇంటి సమీపంలో ఉన్న పెరటి తోట వద్దకు వెళ్లాడు. తోటలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద తీగ కోస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. కుటుంబ సభ్యులు ఖానాపూర్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుని కుమారుడు రాజేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి తెలిపారు.

మేకలను కాపాడబోయి యువకుడు మృతి

తానూరు: ప్రమాదవశాత్తు చెరువులో మునిగి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన యాసిర్‌ఖాన్ (19) బుధవారం గ్రామానికి చెందిన అతిక్‌తో కలిసి మేకలు కాసేందుకు గ్రామ శివారులోని సంగస్‌గాం చెరువుకు వెళ్లాడు. మధ్యాహ్నం మేకలకు నీటిని తాగించే క్రమంలో రెండు మేకలు నీటిలోకి వెళ్లాయి. వాటిని రక్షించే క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. విషయాన్ని అతిక్ కుటుంబ సభ్యులకు ఫోన్‌ద్వారా సమాచారం అందించాడు. మృతుని తండ్రి మోయిన్‌ఖాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

చెన్నూర్: చెన్నూర్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. సిరోంచ తాలూకాలోని టికాడ గ్రామానికి చెందిన రమేశ్, స్నేహల్, సాగర్ సొంత పనుల కోసం మోటార్ సైకిల్‌పై చెన్నూర్‌కు వచ్చారు. పనులు ముగించుకుని మోటార్ సైకిల్‌పై స్వగ్రామం వెళ్తుండగా స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ఈ ఘటనలో ముగ్గురికి గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో చెన్నూర్ సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఎలాంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

ఆరోగ్యమిత్రల సమ్మె బాట

- నిరవధిక సమ్మెతో ఆరోగ్యశ్రీ సేవలకు ఆటంకం
- డిమాండ్లను నెరవేర్చాలని వినతులు
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 74 మంది..


ఆరోగ్యశ్రీ ట్రస్టు కార్యాలయాన్ని ముట్టడించిన ఆరోగ్య మిత్రలు

మంచిర్యాలటౌన్: ఆరోగ్యశ్రీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు డిమాండ్లు పరిష్కరించాలని బుధవారం నుంచి నిరవధిక సమ్మె బాట పట్టారు. అన్ని జిల్లాల్లోని ఆరోగ్యమిత్రలు హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్టు కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళనకు దిగారు. ఆరోగ్యమిత్రలతోనే ఆరోగ్యశ్రీ సేవలను అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో అందిస్తున్నారు. వారు సమ్మె బాట పట్టడంతో ఆరోగ్యశ్రీ సేవలకు ఆటంకం ఏర్పడే అవకాశం ఉంది. 17 ఏళ్ల నుంచి పనిచేస్తున్నా రూ.13,533 మాత్రమే వేతనం ఉందని, ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలను నెట్టుకురావాల్సి వస్తోందని, తమ డిమాండ్లను పరిశీలించాలని కొన్నాళ్లుగా ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్, టీం లీడర్లు, ఆఫీసు అసోసియేట్లు, జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేశారు. మంచిర్యాల జిల్లాలో 16 మంది ఆరోగ్యమిత్రలు పనిచేస్తుండగా, ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 74 మంది ఉన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఆరోగ్యశ్రీ టీం లీడర్ల సహాయంతో ప్రస్తుతం ఆరోగ్యశ్రీ సేవలకు ఆటంకం కలగకుండా చూస్తున్నా నిరవధిక సమ్మె కొనసాగితే ఇబ్బందిగా మారే అవకాశం ఉంది.

వేతనాలు సరిపోవడం లేదని...

ఆరోగ్యమిత్రల వేతనం రూ.15 వేలు కాగా, కటింగ్‌లు పోను చేతికి వచ్చేది రూ.13,533 మాత్రమే. ప్రతీ నెల ఒక సెలవు ఇస్తుండగా.. ఆదివారాలు విధులు నిర్వర్తిస్తున్నారు. ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్యశ్రీ పథకం, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, ఆయుష్మాన్ భారత్, జర్నలిస్టు హెల్త్ స్కీమ్‌కు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జిల్లా మేనేజర్, టీమ్ లీడర్, ఆఫీస్ అసోసియేట్, ఆరోగ్యమిత్రలుగా 24గంటలపాటు విధులు నిర్వర్తిస్తున్నారు.

డిమాండ్లు ఇవే..

- ఆరోగ్యమిత్రలకు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ కల్పించి, జీవో 60 ప్రకారం రూ. 22,750 వేతనాన్ని తక్షణమే అమలు చేయాలి.
- జీతభత్యాలు ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా కాకుండా నేరుగా ట్రస్టు ద్వారానే చెల్లించాలి. కాంట్రాక్టు విధానంలోకి మార్చాలి.
- రాబోయే పీఆర్‌సీలో కనీస వేతనం రూ.35 వేలతోపాటు టీఏ, డీఏ సౌకర్యం కల్పించాలి.

వేతనాలు సరిపోవడం లేదు



ఆరోగ్యశ్రీ ట్రస్టు ఏర్పాటు చేసినప్పటి నుంచి ఉద్యోగం చేస్తున్నాను. వేతనాలు పెంచకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. డిగ్రీ, పీజీలు చదివిన వారే ఉన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచి ఉద్యోగ భద్రతను కల్పించాలి.

– శారద, ఆరోగ్యమిత్ర, మంచిర్యాల

ఉద్యోగ భద్రత కల్పించాలి



ఆరోగ్యశ్రీ ట్రస్టు ఏర్పడినప్పుడు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా చేరాం. 17 ఏళ్లుగా సేవలు అందిస్తున్నా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగానే గుర్తిస్తున్నారు. వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించి, కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించాలి. ట్రస్టు ద్వారా వేతనాలు అందించాలి.

– ప్రవీణ్, ఆరోగ్యమిత్ర, నిర్మల్

లోకేశ్వరంలో చోరీ

లోకేశ్వరం: మండల కేంద్రానికి చెందిన ప్రైవేటు వైద్యుడు వెంకటేష్ ఇంట్లో మంగళవారం రాత్రి చోరీ జరిగినట్లు ఏఎస్సై దిగంబర్ తెలిపారు. వెంకటేష్ ఇంటికి తాళం వేసి గడ్‌చాందకు వెళ్లగా గమనించిన గుర్తు తెలి యని దుండగులు ఇంటితాళం పగులగొట్టి లోనికి ప్రవేశించారు. ఇంట్లో ఉన్న 15 గ్రా ముల బంగారం, రూ.60 వేల నగదు ఎత్తుకెళ్లారు. బుధవారం కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

స్వగ్రామం చేరిన మృతదేహం

కుభీర్: మండలంలోని కీరునాయక్ తండాకు చెందిన సీఐఎస్ఎఫ్ హెడ్‌కానిస్టేబుల్ రాథోడ్ లచ్చు (57) సోమవారం చెన్నైలో అనారోగ్యంతో మృతి చెందాడు. మృతదేహాన్ని బుధవారం స్వగ్రామానికి తీసుకురాగా రామగుండం నుంచి వచ్చిన సీఐఎస్ఎఫ్ జవాన్లు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. మృతునికి భార్య సేవంతాబాయి, ఇద్దరు కుమారులు ఉన్నారు.

దాడికి పాల్పడిన నలుగురి అరెస్ట్

తాంసి: మండలంలోని హస్నాపూర్ గ్రామంలో ఈ నెల 17న నిర్వహించిన గణేశ్ నిమజ్జన శోభాయాత్రలో గ్రామస్తులపై దాడికి పాల్పడ్డ నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్సై శివరాం తెలిపారు. నిమజ్జన సమయంలో జరిగిన ఘటనకు సంబంధించి మక్కల దినేష్, దోత్రే నిఖిల్, దోత్రే బాలాజీ, మెట్‌కర్ విష్ణును అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి మరో ఇద్దరు విశాల్, చందు కోసం గాలిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఇద్దరు రిమాండ్

జన్నారం: జన్నారం అటవీ డివిజన్ జన్నారం రేంజ్ పరిధిలో పోడు వ్యవసాయం కోసం చెట్లు నరికిన ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు జన్నారం డీఆర్వో తిరుపతి తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. జన్నారం డివిజన్ పరిధిలోని అక్కపెల్లి గూడకు చెందిన మహ్మద్ రఫీక్‌ఖాన్, బొట్ల చిన్నేశ్ ఇటీవల పోడు కోసం జన్నారం అటవీ బీట్‌లో చెట్లు నరికారని తెలిపారు. రెండుమార్లు వారించినా వినలేదని, ఈ నెల 17న పోడు కోసం ప్రయత్నించగా కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. బుధవారం లక్సెట్టిపేట కోర్టులో హాజరుపర్చగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టివేత

సిర్పూర్(టి): మండల కేంద్రం మీదుగా అక్రమంగా తరలిస్తున్న పశువులను సిర్పూర్(టి) పోలీసులు పట్టుకున్నారు. ఛతీస్‌గఢ్ నుంచి మహారాష్ట్ర మీదుగా రెండు ఐచర్ వాహనాల్లో కర్ణాటకలోని కోలార్ ప్రాంతాని కి అక్రమంగా 35 పశువులు(34 ఆవులు, ఒక ఆవు) తరలిస్తుండగా సిర్పూర్(టి) మండల కేంద్రంలో బుధవారం తెల్లవారుజామున పట్టుకున్నామని ఎస్సై కమలాకర్ తెలిపారు. సి.రామచంద్ర(కర్ణాటక), నవాబ్‌ఖాన్, స లావుద్దీన్, అల్తాఫ్‌ఖాన్, ఎస్కే ఆదిల్ పాషా, ఆదిఫ్ పాషాపై కేసులు నమోదు చేసి, విచారణ చేస్తున్నామని పేర్కొన్నారు.